రాగం : శ్రీ రాగం

తాళం :

రచన : అన్నమయ్య

సంగీతం :

గానం :

# 163. పిడికిట తలంబ్రాల

ప॥ పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు - కొంత

పెడమరలి నవ్వీనీ పెండ్లి కూతురూ

పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు - కొంత

పెడమరలి నవ్వీనీ పెండ్లి కూతురూ

కొంత పెడమరలి నవ్వీనీ పెండ్లి కూతురూ

చ॥1 పేరుకల జవరాలె పెండ్లి కూతురు - పెద్ద

పేరుల ముత్యాల మెడ పెండ్లి కూతురు

పేరుకల జవరాలె పెండ్లి కూతురు - పెద్ద

పేరుల ముత్యాల మెడ పెండ్లి కూతురు

పేరంటాండ్ల నడిమి పెండ్లి కూతురు

పేరంటాండ్ల నడిమి పెండ్లి కూతురు - విభు

పేరు కుచ్చ సిగ్గుపడే పెండ్లి కూతురు

పేరంటాండ్ల నడిమి పెండ్లి కూతురు - విభు

పేరు కుచ్చ సిగ్గువడే పెండ్లి కూతురు

పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు

కొంత పెడమరలి నవ్వీనీ పెండ్లి కూతురు

చ॥2 బిరుదు పెండెము బెట్టె పెండ్లి కూతురు - నెర

బిరుదు మగని కంటె పెండ్లి కూతురు

బిరుదు పెండెము బెట్టె పెండ్లి కూతురు - నెర

బిరుదు మగని కంటె పెండ్లి కూతురు

పిరిదూరి నప్పుడే పెండ్లి కూతురు - పతి

పెరరేచీ నిదివో పెండ్లి కూతురు

పిరిదూరి నప్పుడే పెండ్లి కూతురు - పతి

పెరరేచీ నిదివో పెండ్లి కూతురు

పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు

కొంత పెడమరలి నవ్వీనీ పెండ్లి కూతురు

చ॥3 పెట్టెనే పెద్ద తురుము పెండ్లి కూతురు - నేడె

పెట్టెడు చీరలు కట్టె పెండ్లి కూతురు

పెట్టెనే పెద్ద తురుము పెండ్లి కూతురు - నేడె

పెట్టెడు చీరలు కట్టె పెండ్లి కూతురు

గట్టిగ వేంకటపతి కౌగిటను వడి

వెట్టిన నిధానమైన పెండ్లి కూతురు

గట్టిగ వేంకటపతి కౌగిటను వడి

వెట్టిన నిధానమైన పెండ్లి కూతురు

పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు

కొంత పెడమరలి నవ్వీనీ పెండ్లి కూతురు